చరణసరోరుహంబున రసాస్థలి రాయుచు నూరకుండి నన్॥
వ॥ అయ్యవసరంబున నలికభీత శతమయూఖరేఖయగు చిత్రరేఖ
యనందత్రియసఖి పంచబాణదోదూయమానసయగు న
మ్మానిని జేరం జని యిట్లనియె॥
తే॥ నీమనంబున దగిలిన నెవ్వఁ డొల్లు। బలుకునా తోడ నాతోడ పద్మనేత్రి।
దాచనేటికి నెనరుగా దాభవన్మనంబు సంతసపెట్టెద నమ్మ మబలు॥
తే॥ మఱియు నెక్కవిధంబున మాయొరుంగ జెప్పదన్నిర హావేదన జెందువారి।
కాయుబుం డోయుటంచునా కాయబుంధు। దిరుగుచున్నాడు వలపుల దిమ్మకాడు॥

వ॥ అని చెప్పిన నప్పరాంబుజముఖి యప్పురగంధికి నిట్లనియె॥

క॥ సుకుమారతనుఁడు నభినవ। మకరాంకుఁడు చంద్రసముఁడు మానవతీరం
జకుఁ డగునొకఁడు ననుఁ గల। జికురంబులు దిద్ది కళలచెగరగించెన్॥

క॥ ఆరాకొమరుని నన్నుం। గూరిచి నంబ్రతుకుదాన గువలయనేత్రా।
నా రీతి యెల్లజెప్పితి। బోరామి దలంచి నీకు బొంకక యనినన్॥

వ॥ ఆ చిత్రరేఖ యిట్లనియె॥

తే॥ గణన కెక్కిన మూఁడులోకముల వారి జిత్రపటమున వ్రాసి రాజీవపత్ర।
నేత్రి నీప్రాణనిధుఁడు నా నేర్పు మెరయ। నంచు నీపతి జూపుమా నతని దెత్తు॥

వ॥ అని తదనుమతి యొక్క యేకాంతస్థలంబున కరిగి యాకాంతామణి
ముల్లోకంబులయందు బేరుగల రాకుమారుల వ్రాసి తెచ్చి యువ్విది
యముందటం బెట్టి॥   (పన్నగేశ్వరుల జూపి మధ్యలోకంబు)

తే॥ స్వర్గలోకంబు దేవతావరుల జూపి। యురగలోకంబు భూపాలమండలంబు।
జూపుచో కృష్ణపౌత్రుని జూపె నంత॥

తే॥ సిగ్గుతోఁ దబులు కలుచెంగవించె। నవ్వుతో గూడ జమట యాననము నిండె
సంతసముతోడ గద్గదస్వరముని గడెఁ। గామినీమణి యాతని గాంచినపుడు॥

క॥ ఆసన్నయొరిగి బాణసు। తాసఖియా కృష్ణపౌత్రు దననేర్పునసం।
తోసంబు దనర వ్రాదు వా।బాసంపద నిట్టులనియె జగతీనాథా॥

క॥ వనితా యీతఁడు కృష్ణుని। మనముఁడు ప్రద్యుమ్నకుమారుఁడు నామం।
బున ననిరుద్ధుఁడు సంగర। మున ననిరుద్ధుండు రూపమున గురుమీరున్॥

వ॥ అని చెప్పి॥

తే॥ కలకల నవ్వియా కలకంఠి కలరవమున దన ప్రాణసఖి గారవమున బలికె,
పలుకు బలుకున గపురంపు పలుకులొలుక దేనియలు చిల్కమానంబులానదాలుచు॥
తే॥ అంబుజానన యెంతగ యత్నశీల వాడె, రేయిన స్వాంత జేసి కుమారి మిషు టించి,
చెక్కుభంగుల నా తోడ చెనగియుష్టు, దూరకున్నాడు ముగ్ధుడు కోరియనంగ॥
వ॥ గాపున చెలియా నా మాది మత్స్వంబు నీ మనంబునం గలిగెనేని నన్ను
మారుని బారికి నెలపెంపుచేయక యిప్పంచబాణుని కుమారు నిం
గూర్చి కూర్చిన తనంబు మీరు వని చెప్పిన యప్పాలంతుకయును
మతి యప్పుయప్పుణంతుక మనోవేగంబునం ద్వారకానగరంబున
కరిగి నిజరమ్య హర్మ్య మధ్య కాంచన ప్రేంఖాళికా కుసుమశయ్యా
తలంబున బ్రియాంతిక సుఖనిద్రాముకుళితనయనుండగు నని
రుద్ధుం దన మాయాబలంబు పెంపున మేలుకనకయుండ దెచ్చి నచ్చెలి
యగు నయ్యుపా తల్పంబున బెట్టినం॥
తే॥ ఆ సరసిజనేత్ర యధిక సంభ్రమమున, చిత్రరేఖ దన విచిత్ర వాక్య(~~భణితి~~,
భణితి వినుతి జేసి ప్రాణవల్లభు ననిరుద్ధు జూచె చంద్రరుచిరముఖుని॥
వ॥ అయ్యవసరంబున ననిరుద్ధుండు మేలుగాంచి వింతయై తోచు కాంతా
జన కూర్మ్యశయ్యాతలంబు చూచి కలయో యదార్థంబని చింతించి
ముందటనున్న చిత్రరేఖం గనుంగొని॥
క॥ తరుణీ నీ వెవ్వతె యిప్పు డీయెడి నన్నదెచ్చు పూనికయున నతని కిసవి
స్తర తెదిలిపి యేలుచు యుపాసతి బూపెన్॥
చ॥ కురులు మొగంబునం జెదర గ్రొమ్మెడ దాకించుక వీడ గన్నులం,

జిరునగవుల్ దొరంగ వ్వుదుచేలము జారగ గన్నదోయిత్రా।
మ్మెరుగులు జిందనెచ్చెలియ మేను గరంబున నూది నిక్కి తా।
త్తరమును వేఢ్యలయుంచె నగ దన్నను గామిని జూచి నత్తరిన్॥
క॥ తరుణి తరులు దారొండొరుల మొరగి చూచు చూపులలోనన్
మరు డిద్దశస్త్రముని గుఢించె మనోహరకువలయ మల్లికామహాశుగములన్॥
తే॥ చిత్రశేఖయర్థశేతాంశురేఖలు। లాటకన్నె తోడిబోటి పిండు।
వోడుకొనుచు సేగ మేడవెల్వడి వాకి। తలపు త్రోసి దలపు దారుకొలిపి॥
వ॥ అంత॥
క॥ అందంద బాదముత్తమకమున్ ముందటి కిందిగువ సిగ్గుము నుకొని నిలుపన్
డెందము తియ్యాడ నిలిచిన। మందగమన జూచి హారికుమారసుతుండున్॥
చ॥ తలపున తత్తరంబొదవ తత్తరపద్మము కేలనంటి న౦।
దలిచె వధూటి గంకణము నొబ్బిని నాదము మీఱ వేడ్కయుం।
వలపులరేని పట్టి మగువాడగు వాయున నూరకుండె నా।
నలినదళాయతాక్షి చిరనవ్వు లురెప్పల నుప్పళించుచున్॥
తే॥ అంగుళీయకసౌభాగ్య మరసిచూచు। వానికై వడి గరపల్లవంబు కేలు।
నట్టియుల్లనయూకుసుమాత్రతనయు। డావధూమణి చెచ్చెర నయ్యెతలయు॥
వ॥ తదనంతరంబు॥
సీ॥ క్రొవ్విరుల్ బాగుగా కొప్పునజేరి వేడుకనపము నారులుగు దిచి।
కస్తూరి పత్రభంగములు దీరుచు లీల గరుపారగండయుగ్మంబు పుణికి।
పేరులు చక్కగా బెట్టి   నచిన్నిగుబ్బలు గోరజీవ్రుకజేసి।

చేరంగ దిగులు ముచ్చిక మాటలాడు వైఖరి గళదవము చాక్రముగ బల్కి।
కప్పురము పల్కు గొరికించు కపటమున నుత్తక్కరందందలయధరామృతంబు చెప్పి।
పారవశ్యంబు నొందించి వారి బాహ్యశీలరతి సౌఖ్యజలధి లోనోలలార్చె॥
వ॥ ఇత్తెఱంగున నత్యంత సంతోషంబున నుద్యానవన విహారంబులను
జలక్రీడా వినోదంబులం గపట ఖ్యాదంబులం బ్రొద్దుగడపుచునుం
డెనంత॥
చ॥ అలసత తోడ దగాను ఘన మయ్యెద నూరుహారాజితోడ జు।
న్నులు నలుపెక్కె జూక్క ప్రకసుంగవ తోడుత నంతకంతకె।
క్కలు డెలు పొందె నిక్కముగు కోరిక పీరికలెత్తె మంటి తా।
బులుసు పయిం బ్రియంబాదవె బోటికి గర్భము నిల్చె నంతట॥
వ॥ ఇవ్విధంబున నయ్యుషా కన్యక గర్భంబు దాల్చుట యొరింగి య
వ్వుదియము దుసల్లు విచారించి యాశ్చర్యంబు నొందివందురి
తద్దయు భయంబున రజ్జింది రయంబున బాణుని యొద్దకు నేతెం
చి యేకాంతంబున నిట్లనిరి॥
క॥ బాణుని కరములకు కపీమా భాను నికరములకు మంద పవనుని కుర్
రాని భవద్దూహమున రక్షో నాయక యిప్పుడు యుషకు చూలేర్పడియెన్॥
తే॥ అనియొరింగించి రంత నత్యంత రోషకలుషిత మనస్కుడై యాత్మ కరసహస్ర
శస్త్రములు మంటలు మియ దక్షు బాణుడాయు పార్శ్వ హార్శ్యంబు డాయనరిగె॥
చ॥ అలసత తోడ సన్నసల నంటిన లత్తుక బొట్టు తోడచె
క్కులు గనుపట్టె క్రొన్నెలల గుంపులతో బాలయల్లకా కలం।

దులదులరాలుచందములతోడ నయూరపురీతి విత్తకుం,
తలములతోడ నింపెసగు దర్పకనందనుఁ జూచె నత్తరిన్॥
మ॥ కనిభీమంబుగ బెట్టిదప్పి చటులోగ్రస్ఫూర్తితో నార్పియు౯,
దనుజేంద్రుం డరుదేరఁ జూచి కుసుమాస్త్రప్రోద్భవుం డున్నతి౯
ఘనబాణాసనపాణియై యదిరి దర్పాసార్వభౌమున్మహా,
శనికల్పాశుగకోటి నేసి పటుఘోషం బెచ్చగా నార్చిన౯॥
వ॥ ఆయ్యవసరంబున నారాక్షసేశ్వరుండు నక్కుసుమసాయకసం
భవుం డగు ననిరుద్ధుం డేసిన యాశుగంబులు నడుమ నఖంతత్రై
పుడమిం బడునట్లుగా నెంనరించె నంత నెండోరులు దమయుబ్బుల
విడిచెప్పి పెరుగు మచ్చరంబునం బోరుచుండి రందు॥
ఉ॥ ఆ దనుజాధినాథుఁడు భయంకరవైఖరి పారిజాతబా,
ణాదిసమస్తసాధనవిహారము సల్పుచు బాణికామన౯,
ఖేదము దైత్యమోదమును గ్రీత్వడబన్నగపాశరాజిచే,
రోదశి వీలనార్చి యనిరుద్ధుని జెసె నుద్ధతి౯॥
వ॥ తదనంతరంబు॥
క॥ ఆ వార్త నారదుండు చని, యా విష్ణుని కెరుగజెప్ప నతడుం ఘనసై
న్యావళులతోడ నగ్రజుఁ, తో వేగమె తోడ వచ్చె దుర్వారగతి౯॥
వ॥ ఇట్లు వచ్చిన॥
ఉ॥ యాదవులెల్ల గబ్బుమెర యర్కబలినందనుపట్టణంబు ప్రా,

సాదములెల్ల గూర్చి వనసంఘములను గ్గు గజసి గొపుర,
క్రోధమొనర్చులయున్న తప్పగొట్టులు త్రోచి సమస్త దేవతా
హ్లాదములుగాఁగ దోర్బల విలాసము చూపిరి దైత్యనాథుఁడు౯॥

క॥ తనబలములతో డగూడ దన్నను సన్నుతిజేసి పిల్చిన నవ్వచ్చితినే।
సు నాగణములతో కృష్ణుని రణమిపుడు చూడ నరేంద్రా॥

ఉ॥ మారుడు మేకుమారుడును మాధవుడేనును శీరపాణియున్
ధీరుడు కూపకర్ణుడు శినిప్రవరుండును గబాశ్వ యుర్రణంబో।
దారబలుల్ పదాతులరాతులుమ్మటన్
శూరతనప్పుటొంతి మిచ్చోద్యము నంది సురల్గనుంగొనన్॥

వ॥ అప్పుడు॥

క॥ హరిబలముచేత బలముగ్గి హరిచే మద్బాహు సత్త్వమణగియు బాణా
సురుడు గడుభక్తి దాటక ఉరుసంబోరతి మిగోపముననుజేంద్రా॥

వ॥ తదనంతరంబ బాణుండు క్రీడాబలుండై సాటి ద్విష్ణుండగు శ్రీ
కృష్ణుని తోడం దలపడిన సంగ్రామంబు భీమంబయ్యెనంత నాకృ
ష్ణుండు దనచక్రధారచే విచిత్రంబుగా నబ్బాణుని బాహుశా
ఖలు వేయు మదలంటనరికి మెండుపరచిన నస్తతుబ్బజార్థం
బు కరంబరుదుగా రెండు కరంబులిప్పించి తినంత నబ్బలితనయు
సంభావించి యు పాసమేతుండగు ననిరుద్ధుండుదోడ్కొని సక
లబలంబులం గొలువ ద్వారకానగరంబునకరిగి గావున కృష్ణుని
వలన నిస్తరణిరి కోరాదని యుప్పరమేశ్వరుండు ప్రమదగణం

బులుగొలువఁగైలాసంబునకుంజనినఁ

తే॥ ఆచతుర్థనుండ నత్యంతభయవిహ్వలాత్ముఁడగుచుఁ జడియుచు నదియపేక,
యతివికారబుద్ధి నాహారనిద్రావిహారసౌఖ్యములకు దూరుఁడగుచుఁ॥

వ॥ కొంతొకచింతించి కమలగర్భు నారాధించిన॥——

సీ॥ పాలునీరును నేరుపరుపఁజాలినయట్టి పుంబుగుబాబామింటుపుటములుబుక,
బసిఁడివన్నియ యమించుపైమించుదళుకులు బాలాతపప్రభఁగేలిఁబెట్ట,
ముఖనీరజమున సమ్మోదంబుతో నిర్వి పలుకులబోటి విభ్రమముమెరుప,
సకలలోకములకు జననకారణమైన తనదుచిత్తము కృపననిగిపెనఁగ,
సర్వదివిజులు దిక్పతుల్ సన్మునులును, గొలువదన్మంత్రమహిమంబు దలపనరిది,
గీ॥ గా నా కమలగర్భుండు కతురయమున, వచ్చి యానరనాయకునెద్ద నిలిచె॥

వ॥ ఇవ్విధంబునఁ బ్రత్యక్షుండైన యవ్వేలుపుబెద్దం గనుంగొని యుతండు ప్ర
ణామంబాచరించి యంజలిపుటంబులు ఘటించి యిట్లని విన్నవించె॥

చ॥ బలరుహగర్భ నన్ను మురశాసనుఁడూరకవైరమెత్తి క,
ట్టలుకహరింపఁబూనె యది యవ్విధంబున నెమ్మనంబులో,
పలమెఱుఁగంగ నీచరణపద్మము నశ్శరణంబుఁ జొచ్చితిం,
కలఁకయణంచి కావుము జగన్నుతకీర్తులు మిన్నముట్టఁగ॥

వ॥ అనవుడు వాణీవల్లభుండు క్షోణీవల్లభునకిట్లనియె॥

సీ॥ పురుడువెళ్లకముందు పూతనాకుచదుగ్ధములనెల్లద్రావించి గ్రోలిచంపె,
పసిబాలుఁడగునాడ బండిరూపమునైన దైత్యవీరుని గుసులకు విరగదన్నె,
నెడదాదిప్రాయంబు వాత్యారయంబున నెఱయ తృణావర్తు నాలమిఁగూల్చె,

నడిచియాడెడు నారదఁడు నద్భుతంబుగా లీలమై మద్దులు నేలగలిపె।
బకుని చెండాడె వత్సకుబారి సవరాజి యువర్యుయియున్న దానవుబిలుకు మ్రొప్ప
బాలవత్సాపత్మ్యదగు నన్నభంగపరచె। మనుజమాత్రుండె కృష్ణుండు మానవేంద్రా॥
క॥ అనవుడు నమ్మనుజేంద్రుఁడు। వనజాసనుతోడ ననియె వాణీశ నినుం।
గనుఁగను ప్రామగద్భిత దుచావె నేయన నతనికి దెలియగ యాతడిట్లనియెన్॥
సీ॥ ధరణీశ యొక్కనాఁ డరుదుగా కృష్ణుండు దన తోడ గోపనందనులఁగూడి।
బృందావనంబున నగ్రేపులమేపుచునా కొనిచల్దిజలాశయంబుదరిని।
జలికాళ్లు దానారగింపుచునే నేగి అతనిమహిమయునేదగనెరుఁగదలచి।
యాబాలవత్సలదలకింపనా కృష్ణుఁ డవ్విధమెఱిఁగియు నవుదానకొమరు
వేగలున్నటుగొబ్లతలకు నాలకు నమ ముద్దుగాదగనొకవత్సరంబరుగు
నంతనే వచ్చినంత చతుర్భుజాకృతితో నాకు దోచె మరియు॥ 2
తే॥ బాలవత్సకములయందు పార్థివేంద్ర। శంఖకౌమోదకీచక్రశార్ఙ్గకరుఁడు।
కౌస్తుభోరస్కుఁడును నీలకాంతితనుఁడు। నగుచు బోడకట్టె నంతనే నన్మహాత్ము॥
క॥ చరణావళులకు నారగితిమచ్చిరముల ధ్రద్రేణుపటలిచే భ్రాంతమున్లా।
పరగగనానందాశ్రులు। గురియగనాదేవు కడమ ముళ్ళితకరుఁడనై॥
మ॥ శివ సర్వాత్మక వాసుదేవ హరి రాజీవాక్ష గోవిందమా।
ధవ దామోదర భోక్త సృష్టిగదా ధారప్రపంచాత్మదా
నవసంహారక చక్రపాణి మునివంద్య బ్రహ్మవైకుంఠవి
ష్ణు విరాజిత్పాదయాదవేంద్ర సుగుణా నారాయణా భూధరా॥
క॥ అని సన్నుతించు కృష్ణున। కు నునే దొంగిలిన బాలకుల క్రేపుల గా।

కృష్ణ నిష్పత్తి నవి గావున ననగాని సుగా వనొంపనని యబు త్తరింగ॥

వ॥ తదనంతరంబు॥

(+వైరపు మాటి|

తే॥ అఖిల రాజ్యంబు పాలించు నేర్పు లుడిగి దొరలను పలాలనము సేయు+
యంబు జాత్రలలతో గూడి సయ్యాటమెడ వియాత్ర పాలుం దుర్భీతి నిట్టని తలంచు

తే॥ హరి ప్రతిజ్ఞ చేసె శరములచే నొంచె| చక్రధార నొంచె సంగరమున|
నొక్కమాసములో మహాద్భుతి నన్ను జంపనందు గొన్ని దినములరిగె నిట్టు॥

వ॥ అని బహుప్రకారంబుల పరితాపంబునం బొరలు నా చతుర్థను
సమ్మేళంబునకు నొక్క భిల్లుండు తరుగుదెంచి కేలు మొగిడ్చి॥

క॥ జనవర మనపాలములు కర్జులను దునుము గృగయుగు మితితో నరుగుదెంచినవా|
తని విన్నవించ సంతసమ్మున జెందియ తడు చిత్తమున నిట్లనియె॥

క॥ కాయమునకు ప్రాణములకు నేయక్కర యట్టి చావిమి యెనరునకు బ|
ద్వాయు తలోచనునకు| నేయనువు నమొరగియె తనికిది యొరిగింతుజ॥

వ॥ అని కొంత దడవు చింతించి శౌరి పేరను దువక శరణు వేడదని తలంచి
చంచు మార్గంబున వెంట నరిగి॥

క॥ కనుగొని లెంనా చతుర్థను| మనుజాధీశ్వరుడు| శూరుం మందరధీరుణ్|
గీర్తి విహారుణ్| వననిధి గంభీరు జంభవైరి కుమారుణ్॥

తే॥ కని మనంబున భయభక్తి ననగిపెనగ| గానుక లుత్ప్రాల జాలుపగా నమర్చి|
చక్క జాగి విముక్త హస్తములు మొగిచి| వినయము ననతని కిట్లని విన్నవించె॥

క॥ మిన్నక బలియు తాకతునా| మన్నిగొనంబోని మెరయ మనమెరియంగనా|
పన్నశరణ్యుడవనిని| మన్ననగని వచ్చినాడ వలనుఫు మునన్న॥

తే॥ అనుచుగ్రుమ్మరప్రొక్కి యర్జునవిభుండు। లేవకుండినహస్తరాజీవమునను।
నతని బ్రియమున నెత్తి యర్జునుడు బలికె। నినుబ్రియంబున గాచెదననుచు మరియు॥

మ॥ మనుజాధీశుల జంపనెల సకలామర్త్యుల్ దగన్ లేచివ।
చ్చిన శ్రీకృష్ణుని పాదమాదనిను రక్షింతుం భయంబెద్దిన।
మ్మునరేంద్రా వినుమత్ప్రతిజ్ఞ ~~[illegible]~~ భవనంబుల్ సాక్షిగా గావకుం
డినమస్త్రాద్యము నాదు నిష్ఠుర కృపాణిం దెచ్చుకెందు నవ్వడిన్॥

వ॥ అనియా చతుర్థనమనంబున నమ్మకబాతవము నట్లుగా ఘోరప్రతి
జ్ఞ చేసి యనంతరంబాతండును దానును ననేకాక్షోహిణీబలం
బులతోడ రణంబుజేసి యతని చక్రధారచే ధర్మనందనుం డో
క్రరుండును దక్షనందనసమశి క్రమ్మరం దత్కరుణాకటాక్షం
బున బ్రతికితిమని కలగాంచి యదరిపడి లేచి అప్పార్థుంతు అ
ప్పార్థివునకు నిట్లనియె॥

ఉ॥ ఎవ్వరు నీకు వైరి గతమెయ్యది నీయెడ వైరమెత్త నీ।
కెవ్విధి భీతి బుట్టెనె పవేంమి సమస్తము చెప్పుమన్న వా।
డవ్విధమెల్ల దెల్పుటకు నై కరయుగ్మము మోడ్చి పల్కినా
కవ్వడితో యుతం దనమొగంబున దీనత నంకురింపగన్॥

తే॥ కాననంబున నొందు తురంగంబు గాంచి। దానినెక్కిన నతి విచిత్రంబుగాగ।
దివ్యలోకంబులకునేగి తీవ్రమెసగ। మగుడి ఫల్గుణ యాకాశమార్గమునను॥

తే॥ యమునమీద వెతలయ రుడేరనత్తురం।గా శ్వఫేనమంబు జాన్వహస్త।
జలములోన బడిన నలిగి యాతడు నన్ను। జంపబూనె నాలకు చక్రమునను॥

క॥ అదిగారణమున భీతిం, గదిసిన డెందంబుతోడఁ గమలోద్భవ రు-
ద్రదిగీశులఁ గావుమనిన, నదిదము చేఁ గాదటంచు నరిగిరి యంతన్॥

వ॥ దురంతచింతాక్రాంతస్వాంతుండనై యుండి మద్భాగ్యవశంబున
నీ చింతాసముద్రంబు నీ కరుణాకటాక్షంబున నావచే దరింపం
గంటి మంటినని విన్నవించిన॥

ఉ॥ ఆ నరనాథువాక్యము భయంకరమై తన వీనులందు నుం
గ్రానలకీలపోకి నత్రియంబరితాపము నందఁజేయఁగ
న్గానలను నశ్రులుప్పతిల గుండెలు ఝల్లన వెచ్చనూర్పుచు
న్మానసవీథి జింతిలుచు మ్రానుపడియుండె నరుండు దుఃఖియై॥

వ॥ ఇవ్విధంబున గొంతదడవు చింతించి తనలో నిట్లని వితర్కించె.

తే॥ ఏమిసేయువాఁడ యిట్టి దుస్సంధికి నేటికే గుదెంచి తీపాలమున,
కేత నుండి వచ్చె నీ నృపు డిచటికి, వీనిఁ గావ నేల పూనితి పృథు॥

మ॥ మునుపే యూతఁడు కృష్ణుపేర్కొలిన సన్న్యాసంబున న్జెందకే,
మను దుర్దదద్విభుతో రణాంగణమునన్ మార్కొలు గల్పించెనే,
మను దుర్దైవము మాకు నెల్ల దనువున్ బ్రాణంబులున్ రక్షకుం,
డును నైయుండు నుదేశికుండు నని కృష్ణుండే కదా చూచినన్॥

తే॥ అట్టి పరమాత్ముతోడ తానేననియు నరచ్ఛా డెట్లు దేహంబుతోడ జయించవచ్చు,
నెట్లు తని గాచు టెట్లు దీనికేమి సేయుదు నిందరకేది గతియొరా॥

తే॥ వాసవంతటివాఁడు సంగరస్థలమున నెదిరించి ధరణిగూలె,
మరియు దక్షటిరిపువీరవరం డెలంబు,

పలుకుమా కానీ సరోజాక్షు పెంపుచేత
నరుతనా కథ యంత భండనమునందు
నిల్వగలనె యటంచు వెంతయు నతండు॥

వ॥ తన మనంబున నిట్లని వితర్కించె॥

క॥ తన తనువు నిలుపుకంటెన్ దనమాటనిజంబుసేయ దగుధీరులకున్
దన పలుకు నిఖిలసురలకు దనువొసగ దధీచి కీర్తి ధన్యుడుగాడే॥

క॥ శరణాగతు దగు వానిం గరుణం దనువైన నిచ్చి కావగ దగు భూ
వరునకు బత్రికై దన శరీరమాంసము శిబి యొసంగడె గరుణన్॥

క॥ జీమూతవాహనుం డొకపాముకై విహగపతికి ప్రాణములీడే
యామాట సూర్యచంద్రులు భూమియుగల కాలమును విబుధస్తుత్రా

క॥ శరణాగతు   బరగమిధ యాగవర్గము పుణ్యం
బరుడుగచేకొనతే దా నరకములం గూలి వేదనల బడునెపుడున్॥

క॥ కాపున శరణాగతునిన్ భూవరుగాచె దసమీర భూమిన్ హరిచే
జాపైన లెస్సయటుగా దా విజయంబైన మిగుల ధన్యతగాదే॥

క॥ తాతకు నధర్మసూతికి నీతెరగెరుగంగజెప్పి యొసనుర్ వారున్
చేతనగు కొలదిబెనగెద మాతల మర్త్యదైవమున్న దని యాతనితోన్॥

క॥ అనఘా యిష్టుడు నీపురమున కరిగె నీకు సైన్యములం గూడి రయం
బున రమ్మని పంపెను సురేంద్రనందనుండు తపుడు తని పురమునకరిగెన్॥

వ॥ ఇట్లు ర్జునుం డరిగిన యనంతరంబ యాచతుర్ధనఖనాయకుండు

మనంబున సంతోషంబు నొంది తనకు నిజరాజధాని యగు కుండిన
నగరంబున కరుగ దెంచి కతిపయదినంబు లుండి చతురంగ బలస
మేతుండై యమరావతీ పురంబునకుం బోలిన యింద్రప్రస్థపురంబునకుం
జనుదెంచి యుండు.

చ. అని తనూభవుండు దివిజాధిప నందను డుంగవల్లు దం
బున గొలువై   రభూషిత సాధవు సందు కామినీ
జన వృదు హస్త సంకలిత చామరవీజన జాత వాతపో
త నికర లోలకుంతలుని ధర్మతనూజుని గాంచె వేడుకన్.

ఆ-3.
తే. కని యుపాయనంబుగా మత్తకరులు
మణులు మృగేంద్రగామణులు దురగ
రత్నములును వర్ణ.రాసులు బ్రేమన
మర్పణంబుసేయ నతడు మెచ్చి.

క. ఆ నరనాయకు నకుస, స్నానంబొనరించి నవ్వమణి పీఠికా
సినుఁ జేసి సురేశ్వరసూ, నుని దెస జూచి ధర్మజుఁ డుంగడు సన్నన్.

తే. తేతడే భూమి విభుడు పేరేమి యిటకు
రాక్రియోజనమేమి దిగ్రమవము తోడ
తెలిసె ప్పుమటన్న నాదేవరాజ
తనయు డిట్లని పల్కె హస్తములు మొగిచి.

చ. అనఘ వరేణ్య కుండిన పురాధిపుడీతడు పేరతుంచ తు
ర్థనుడను నాతడీను మృగరాజిన ణంబగ వేటబోయియు.

తనచటికే గుదెంచి కపటంబున బల్మను నన్నిరోధి రాయు।
కృష్ణుఁడు చంపబూనె తగ గావుమటంచు మహార్తితోడుతన్॥
తే॥ శరణు చొచ్చిన వారి రక్షణము సేయు। వలయు వీరులకని తుదిదలచి కావ
బ్రతిన చేసితి   తరణంబు శౌరివైరి యని చెప్పనే తండ్రు వసుమతీశ॥
క॥ శ్రీవిభుని తోడి వైరము। భూవరు ప్రాణంబు గాచు పూనికయును నా
కే వెరవున గూడెడునని। దేవరకె తెలింప నరుగుదెంచితి భీతిన్॥
తే॥ నా ప్రతిజ్ఞయు నీతని ప్రాణములు గావ ~~స~~
నే విధేర వరు నట్టి దూహించుమనుచు ~~ఖే~~
ఖేదమున మీద వ్రాలిన పార్థు జేర।
దిగిచి యిట్లని పల్కె యుధిష్ఠిరుండు॥
మ॥ సకలాపాయ వి~~నా~~దారణుండు నయశాస్త్రప్రౌఢుడాయోధనో।
త్సుకు డుద్దండ విరోధిసంహరణ దక్షుం డుగ్రశస్త్రాస్త్రజ।
లకళావేది గిరీంద్ర ధీరుడు సదోల్లాసాత్మ పంకేరుహా।
ఢు కళంకం బుండగు కృష్ణు నోర్వ నజ దుర్గాధీశులున్ శక్తులే॥
క॥ హో నా శరణాగతుకై। మేనులు హాని కొసగి కీర్తి మించి సురేంద్ర
శ్రీ నెగడెద మిది విడచిన। హీన ప్రబ్రతుకేల రాజ్యమేటికి మనకున్॥
తే॥ వాసవాత్మజ మును నీవు జేసినట్టి। ప్రతినయే మత్ప్రతిజ్ఞయూరాబు గాదు।
ననుచు దమ్ముని నూరార్చి యా మహీశు। భయము మాన్పియు సంతోషభరితు జేసె॥
వ॥ ఇవ్విధంబున నమ్మహాపతి యగు చతుర్థను భయంబు దీసి యయ్యబ్జాత
శత్రుం డంతఃపురంబున కరిగె నని శుకయోగీంద్రుండిలావంతునకు

జెప్పినవిధంబె జేంగించినయటమీది వృత్తాంతంబేమని యడుగుటయును.

మ॥ అశకృత్తారినికాయకాయబుధధాధృష్టాత్మసంజాతభీ,
మసభోద్భాతసమానమానవధరాకందారమందారము,
ఋ్యసమస్తగ్రహదత్తరాజ్యబలభోగశ్రీయశోనిత్యని,
త్యసముచ్చ్రితకృష్ణకృష్ణమకుమారామారజిత్ప్రాభవా॥

క॥ ఉర్వీదేవసమూహా! శ్రీర్వాదసమేధమానసింధురతురగా,
ఖర్వశ్రీసంతానా! గర్వతరిప్రహరణాచరణకౌక్షేయకవా॥

తోటకవృత్తము.

కరుణాకరమానసకస్త్రయశః పరిపూరితనిర్మలపద్మభవాం,
తరమారమణీమణినాథపదాంబురుహద్వయపూజనపుణ్యనిధీ॥

గద్యము॥ ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్రచరికొండ తిమ్మనామాత్యపుత్ర సకలవిద్యాపారీణ శతఘంటసురత్రాణ సుకవిజనవిధేయ ధర్మయనామధేయప్రణీతంబైన చిత్రభారతంబను పురాణకథయందు పంచమాశ్వాసము.

14

శుభమస్తు.

చిత్రభారతము.

షష్ఠమాశ్వాసము.

క॥ శ్రీయువతీకరుణాదీర్ఘాయతసంపద్విశేషహర్షంభూరుహా
ధేయశశిదానహారిగౌభాయన్మలపల్లి మాదయప్రభుపెద్దా॥

వ॥ అవధరింపుము వ్యాదుమధురవచనరచనా మునిజాతుండగు
సూతుండు హరికథాశ్రవణాహ్లాదులగు శౌనకాదులకునిట్లు
నియెనయ్యజాతశత్రుండభ్యంతరమందిరంబునకుంజనియంత
వృత్తాంతంబును గుంతీద్రౌపదులకెఱింగించి భీమార్జుననకుల
సహదేవచతుర్థనసమేతుండై నిజబలంబక్షౌహిణీద్వితీయంబు
నుంగాఁ ఉపగరినగరంబునకరిగి తమతాతయగుభీష్మపావికిం
జనియతనికిఁ బ్రణామంబాచరించి తదనుజ్ఞాపూర్వకంబుగా, నుచి
తపీఠంబునంగూర్చున్నయంత సహాజసంభాషణంబులాడుం-
చు నాదేవవ్రతుండా ధర్మనందనునకిట్లనియె॥

తే॥ పాండవాగ్రజయూమినె పంబుగ వినెఁ దమ్ములును నీవు యధికవేగంబుతోడ,
నిచటికేతెరనేమానవిశదవృత్తి విధంబంతయును నాకునెఱుఁగఁజెప్పుము॥

సీ॥ అనవుడు ధర్మనందనుడుగేలుమొగుడ్చి యయ్యమహాత్మునితో ననర్జునంతునను,
వేటబోయినయట్టి విధంబును గుండినాధీశుడు వచ్చి ప్రార్థించుటయు
నతనింగావఁబూనియని మిషేశ్వరసూతి ప్రతినగావించినపద్ధతి
యును, తమ్ముని మాటయుద్ధతి మీర చెల్లింపనెడ బద్ధచందంబు, ను
చితభంగి॥ తెలియచెప్పిన నాతండు కలకనొంది, వేడినిట్టూర్పుని
గుడించి విషమకార్యమయ్యె కృష్ణునితోడ కయ్యంబుకలిమినను

చు చింతించె యుల్లమున నతనితోఁ దు॥

శా॥ భద్రేభాయితసత్వశాలి సమరప్రౌఢప్రతాపాఢ్యుఁ డ
ఛ్ఛిద్రప్రాభవుఁ డుగ్రవైరిదనుజశ్రేణీతమస్సూర్యుఁ డో,
షోద్రేకుండు గుణౌఘభూషణుఁడు నా సాయుద్ధద్వంద్వుని,
ర్నిద్రాయుద్ధాత్యంతునన్నైన శౌరిం రయనిలో నిల్పేసహారుం దోప్పనే॥

క॥ ఎక్కడి చతుర్థనుండి టుద్రిక్కాని యేతెంచె పుండరీకాక్షునితో,
నెక్కడి పోరాటము మన, కక్కట సమకూడె దైవ మమా యని మరియున్॥

క॥ వెలిదనరు వెలురు లగుదును, నలఘుమతిస్ఫురణ కరతలామలకముగా,
దెలియఁగ గబ్బితనంబున, బలికిన నగఁ దాం దునెట్టి బలియునైనన్॥

మ॥ వనజాక్షుండంబలి వేత జేసె నలదేవజ్యేష్ఠు శీర్షంబు బోఁ(వ)
నెంనరించెఁ వురురూపుమాని నమరప్రాతీశు నెంచెం దజో
ధనులెల్లం బ్రతి వాసరంబునను   నమః కర్మణే,
యనుచుఁ ప్రెక్కగదానిఁ గల్వ మనశక్యం బౌ విచారించినన్॥

క॥ కావలసిన యర్థంబులు దైవప్రేరణము కతన దానె యగుచున్,
గావున నర్జునదూరం, గావల రాజ   దగు మనకున్॥

క॥ అని యాగంగానందనుం, దనిపిన ధర్మజుఁడు వేత్రనవనీనాథుం,
డును దమ్ములతో జనుదే, రనరిగ ధృతరాష్ట్రమందిరము నతం డనఘా॥

వ॥ అదియు శరచ్చంద్రచంద్రికానూనప్రభాపటలచటులహీరవార
స్థగితహేమకుంభవిరాజితంబును బాలభానుభానువిజృంభమాణ
మాణిక్యబద్ధసమిద్ధభిత్తిమనోహారంబును శుద్ధస్ఫటికఘటిత

ప్రాంగణప్రదేశంబును నానావిధవిచిత్రవితానసంతానసముల్లసితో
పరిభాగంబును ముక్తావల్లరీప్రభాఝల్లరీతోరణాలంకృతంబును
వివిధమణిగణరంగవల్లీవిలసితంబునునై సరోవరంబునుంబోలె రా
జహంసధార్తరాష్ట్రనివాసంబై హరికథావిలాసంబునుంబోలి
కర్ణానందకరంబై రాజసకృత్యంబు దుశ్శాసనగారవంబై
చండభానూదయంబునుంబోలె శోభితపద్మినీమండలంబై యొప్పు
నందు॥

సీ॥ అంగవంగకళింగబంగాళనేపాళచోళబర్బరసింధుమాళవాంధ్ర।
మహారాష్ట్రసౌవీరఘూర్జరసాల్వమత్స్య।
లాటకర్ణాటమాళవకురుప్రైనసామంతయామునయవనమద్ర।
కొంకయకేకణాటంకణ నకుళిందసౌరాష్ట్రపుళిందపాండ్య।
కాశికాశ్మీరనాటత్రి ఘూటిబోటమళయాళకోసలపుష్పితాది
భూపతులు దొరలు మంత్రులు బంధులు గొలువ నోలగంబు (వే తీర్చు) ధృతరాష్ట్రుండు
తే॥ నిఖిలరాజన్యమౌళిమాణిక్యవిమలకిరణనీరాజితాంఘ్రిపంకేరుహుండు।
నిరుపమానంతసంతోషభరితుడగుచు నిండుగొలువున దుర్యోధనుండునుండె॥

వ॥ అంతనయ్యజాతశత్రుండు భీమాద్యనుజచతుష్టయంబును
చతుర్ధనుండునుం దోడరా ద్వారికులవలన నవసరంబెరిం
గినవాడై కొలువుకూటంబునకుం బని అయ్యాంబికేయునకు
వందనంబాచరించి తనకుమొరగిన దుర్యోధనాదికుమారులను
తక్కినరాజవరుల నాలింగనసంభాషణాద్యుపచారంబులగారవిం

చి కనకపీఠికాసీనుండై యందరు నుచితాసనంబులం గూర్చుండనియ
మించి తత్తదుచితప్రకారంబున సంభావింపుచున్న యవసరం
బున నచ్యుతుర్జునుండు నుంద్రచ్ఛికురానికి నమస్కరించిన॥

క॥ ఆ నరనాయకు గౌరవ। భూనాథుం డెత్తి ధర్మపుత్త్రునితోనీ।
మానవపతి యెవ్వండిల। రానేమి గతంబు గలిగె క్రమమున చెప్పుమా॥

క॥ నావుడు ధర్మజు డక్కురు। భూవరునకు నెంత కరుణ బాంధవం
దేవవ్రతునకు చెప్పిన। దేవన్నరు పూర్ణ్వరాజు దెప్పరముదగన్॥

వ॥ ఇట్లు పలికె॥

తే॥ అర్జునుప్రతిసలోగూడ నవనినాథ। నితని బాలింపు మిందుకై యుబటాకగు।
దెంచినాడెట్టి కర్జంబు దేవవాహి। నీసుతుంతు వినిబ్రోవనే తలంచె॥

క॥ మీమనమున నిక్కార్యం। బేమని తలచితిరి నానరేంద్రుడు కృపతో।
నీమనమున గల్గియుంతగ। నీవు నుజేశ్వరుని గావనెంతునె నాతో॥

వ॥ శకుని కర్ణ దుర్యోధన దుశ్శాసనులు దమలో విచారించి పార్థించియందు
శకుని ధర్మజునకిట్లనియె॥

ధర్మతనయ నీకు దగునె బెలవు బోలనే దుష్ప్రతిజ్ఞ చేసి యిట్లు వలుక
+యాద వెంద్రసత్వమంత యయువు నమెరుం। గురుము గాదె గెలువ గూడునని॥

వ॥ అనుచు గర్ణుండిట్లనియె॥

ఉ॥ అర్జునునంత వాడితని నాదరణంబున గావబూనెనా।
నిర్జరులెల్ల వచ్చి ధరణీవర కోటుల గూడ్చి విక్రమ।
స్ఫూర్జితమూర్తియై యునికి జూచ్చిన వీని వధింప శక్యతే।

గర్వము నందలంప నలకంజదళాక్షుని చెప్పనేటికిన్॥

వ॥ అనిన దుర్యోధనుం డిట్లనియె॥

మ॥ వనజాక్షుండు తనంత చాపగురుడశ్వత్థామయుం గౌతముం,
డును మీరెవ్వరునేను బాహ్లికుడు గర్ణుండున్ మదీయానుజుల్,
ఘనుల్ రాజులు భీమజాద్యసురలున్ గంగాసుతుండాదిగా,
మనసైన్యంబుల గూడి శోభిన రణవ్యూహ మందలి స్థిల్లునేన్॥

వ॥ అనిమరియు వీరాలాపంబులాడి శరణాగతుండగు నీచతుర్థనుం
గావంబూనిన యర్జున ప్రతిజ్ఞలోన వధరునని నిశ్చయంబుగా బలి
కిన యనంతరంబ దుశ్శాసనుం డిట్లనియె॥

చ॥ మనము సమస్త భూవరసమాజము సేనలతోడ గూడి రా,
బను ప్రదవందనా ధరణిపాలురు వచ్చు ససైన్యరాజితో,
గనుక దలిర్ప ద్వారవతికిం జని వేడలు బెట్టి యాచతు
ర్ధనుని భయంబు వాపుదము దానవసంహరు బారదోలుచున్॥

వ॥ నా పుత్రు నాదుష్టచతుష్టయంబు నాలోకించి యయ్యుధిష్టరుం
డిట్లనియె. మనము సకలరాజన్యసైన్యంబుల రావించి శ్రీకృష్ణుని
తలపు దెలియనొక్క దూతంబంపి యతని కార్యంబు దెలిసి సేయవల
యు చందంబున జేయుదము. గాంగేయుడిబ్భంగి నిశ్చయించుననిన
తక్కినవారెల్ల నట్లకాకయనిరంత నంత వృత్తాంతంబు విని
యశేషరాజన్యలోకంబును నిజసైన్యసమేతంబుగా రాబనిచి
పాండవేయుల నిజనివాసంబునకనిచి చతుర్ధనునకు నొక్కహా

శ్వంబు విడిదియొసంగి నియమించి దుర్యోధనాదులును తత్సైన-
భృత్యామాత్య వర్గంబులు న్విడుకొల్పి కొలువు చాటించి, ఆ
యమ్మంబికేయుండు సంజయు కరంబూతగాఁగొని విదురుండు
దోఁతరానభ్యంతర మందిరంబున కరిగె నంత నానాదేశాధీశు
లుం దమతమ చతురంగబలంబులతో హస్తిపురికి రాదొడంగిరందు.

ఉ. భండన భీము విక్రముఁడు బాణకళానిపుణుండు మత్తవే
దండ ఘటాతురంగమ రథప్రకరంబులతో దమత్సవిభూ
మండల నాథుఁడైన యరిమాన విభంజన శాలి యావిరా
టుం దరుదెంచె సంగర పటుత్వమునం గురురాజు వేటికిన్.

ఉ. సింధుర బంధురాశ్వ రథసేవితుఁడై చనుదెంచె సన్నభః
సింధుర మాను జాత సుర సింధుర పాండుర కీర్తి వేడుకన్,
సింధువిభుండు సైంధవుఁడు శత్రు ముఖాయుధ దీప్తితుండు దా
ర్వాంధుఁడు యుద్ధరంగ నిహితాహిత వీరుడు దారమూర్తియై.

క. విందానువిందు లఖిలారిందములు గ్రాహవాహ పరిశ్రమసేనా
బృందముతో వచ్చిరి యానందం బెసగంగ హస్తినాపురమునకున్.

క. మత్తగజ దానధారాయత్త భ్రమర వితాన హారిసవనముతో,
చిత్తము సమెచ్చు చున్ భగదత్తుం డేతెంచె గబ్బితనమెంరవతగన్.

క. క్రోడాకంపిత కూర్మవ్రాత దిశాకుంభికుల గోత్ర గోత్రమరుచ్ఛుం,
ఘాతంబుదియై సమరశ్రీవారతి మీర దృష్టకేతుఁడు వచ్చెన్.

తే. దక్షితారాతి రాజకాంతా కుచాగ్ర(హారి హారగళుచ్ఛ)సంహారచరణ,

కృపాణభూషితనిష్ఠురపాణియుగుఁడు సేనతోఁ గూడ నాసుదక్షిణుఁడు వచ్చెన్॥

క॥ నిజకరిహరిరథసుభటప్రజపాతోద్ధూతభూపరాగనీ
రజపిహితులై కేకయులు। క్షజవుగ జనుదెంచి రపుడు గరిపురమునకున్॥

క॥ అక్షౌహిణి నిజమహాశుగ। లక్షీకృతవైరినృపకలాపశరీరుం
డక్షౌహిణితో బాంచా। లక్షోణీశ్వరసుతులలవు(?) వచ్చెన్॥

శా॥ చండారాయోధనుకల్యుదున్నతభుజాచంచద్గదాదంతమా।
ర్తాండప్రోద్భవతుల్యు డుగ్రరిపువీరస్వాంతుశల్యుండు శ
ల్యుండక్షౌహిణి తన్నుగెల్వగ జయోద్యోగంబుతో
ద్దండప్రక్రియ మించ నచ్చుటికి బాతాళక్రమాధీశ్వరా॥

శా॥ రక్షోనాథశిఖావతంసము సమగ్రప్రాభవుం డుగ్రయు
ద్దక్షోణీతలభీష్మముఖార్తిరిపుకాంతాకంఠసూత్రాంఛిదా
దక్షోక్షుద్రకుఠారహస్తుఁడు సముద్యత్ప్రోద్ధధూమధ్వజుం।
డక్షౌణోద్ధతి వచ్చె భీముఁడు దానక్షౌహిణీయుక్తుఁడై॥

శా॥ అంగాధీశుఁడు చోళవల్లభుఁడు బాంధవ్యప్రీతతేంద్రుండు గాం।
శింగుండాంధ్రవసుంధరాధిపతి పాళిందుండు నేపాళుఁడున్।
బంగాళేశుఁడు మాళవక్షితిపుఁడున్ బానాటనాథుండు న।
వ్వంగక్షోణివిభుండు నాదిగ జగద్వంద్యుల్ నృపుల్ వేడ్కతోన్॥

వ॥ అరుగుదెంచిరి మఱియు మాహిష్మతీపతియగు నీలుండును విద
ర్భాధీశ్వరుండగు రుక్మియును మొదలుగా నానాదేశాగతరా
జన్యులు పదునాలు గక్షౌహిణులతోఁ దంగుండి చనుదెంచిన ద్రుపద

రాష్ట్రానుమతంబున దుశ్శాసనాది ధార్తరాష్ట్రులు తమ తమ మూల
బలంబులేడక్షౌహిణీలుం గొలువ రథాధిరూఢులై యెదురు చని
యారాజసమూహంబు దోడ్కొని హస్తిపురంబునకు వచ్చి యం
దయ్యైరావుల విడియ నియమించిన వారలకు నప్పురంబునం దగ్గ
హేమాద్యానప్రాంగణప్రదేశంబును బట్టుబాలకత్రిక్కిరిసియుండెనంత.

తే. పాండవులు కౌరవులు సర్వపార్థివులును
హస్తిపురమున గూడుట యాప్తచరులు
దనకు వినుపింప గృష్ణుడుద్ధవుని బిలువ
నంపి యంతని తోడ నిట్లనుచు బలికె.

క. తలియు నంనానెయు మునను గలయక కల్లోదకము ప్రకరింపాంతే
యయు గౌరవులిపుడేన   స. కలిన్నృపుల గూర్చినారు దదినగరమునన్.

వ. ఇందు.

పాండవులు నాకు నెంతో పనియు జెప్పి ।
వాని జేయరులజెడ్డి కార్యమెత్తి ।
రెంటనవినుపింపరిందుకేమి పుత్తుబా ।
చిత్రమయ్యాడి బుద్ధినె ధ్రువంచి చెప్పుము.

వ. అనవుడు గృష్ణునకు నుద్ధవుండిట్లనియె.

తే. మనము బంధుల మంధరాత్ముల మయిన । గలుగు నృపులును వారికే కలసినారు ।
రిపుడు కందుననరసి తలంచి చూడ । నింకనొక మాట వినుము నియుక్తులనియె.

సీ. ధృతరాష్ట్రుపైనా ధృతరాష్ట్రుండు వచ్చినాడు బన్నగరాజు గూడి ।

యీరాజరాజుపై నారాజరాజాత్మి యరుదెంచెనొయచ్చులలమి గొలువ।
నీధనంబయియు నయియు నాధనంబయియుండెత్తివచ్చెనొ ధరవరవరవణంక।
సాత్త్వెనగొన్న సాపృపుటులకరతనకా కన్నవీరవిజరణి గూడ।
కారణంబేమియచటికొక్కరుని బంచి। తెలియఁగాఁదగు నిదివిని
వు॥ అనిన నయ్యావద్భాత్త వుండు త్రికాలవేదియంయయ్యను రాజధర్మం
బవలంబించి యశ్రారునింబియుపించి యతని తోనిట్లనియెనాత్మజా
క॥ పాండవులు గౌరవులువే। దండిపురమున సమస్తధరణీశులు।
ద్దండత గూరిచిరటయా। దండున కుంభోయి ధర్మతనయాదులతోఁ॥
క॥ చెప్పినయంయంబునవారి విధంబు సత్త్వముండెలిసి రయం
బున రమ్మని యనుపవనతడు। చనియెం రథారూఢుడై గరిపురమునకట్టు
వు॥ చనియతండు తత్పురోపనప్రాంగణప్రదేశ
స్థసకలసైన్యంబు యున్నతప్రాకారగోపురాట్టాలకప్రాసాదం
బులంగనుంగొనుచు నరిగియుత్తిగి రాజమందిరద్వారంబున
రథావతరణంబుచేసి దా

దనరా
కెతెంగించి తదనుజ్ఞాతుండై సభామంటపంబునకుంబోయి
యుచ్చుటగాంగేయ బాహ్లీక సోమదత్తాదిజ్ఞాతులును, ద్రో
ణకృపాశ్వత్థామ

కర్ణాది
దొరలును. యుధిష్ఠిరాదిపాండవేయులను సుయోధనాది-
సహోదరవర్గంబును ద్రుపదసౌబలసైంధవాదిబంధులును
ల్విమద్రుమంగధ మాళవనేపాళ

ఖసింత

కొంకణ కోసల కురుకురుకూరూశాది దేశాగత రాజవరులను
విదుర సంజయులుం గొలువ ననర్ఘ్యమణి సింహాసనాసీనుండై-
పె. బున్న పై చిత్రంబునకుం బ్ర
గాంగేయ ద్రోణాదులకు నమస్కరించి తనకు నభివందనం బా
చరించిన కౌంతేయ గాంధారేయాదుల నాలింగనంబు గావించి
తత్కీనవారలచేత సంభావితుండై యుండ
చేత తనకని పెట్టించిన కనకపీఠంబున గూర్చుండి కుశలప్రశ్న
కంబుగా తత్తదుచిత ప్రకారంబున వినోదలాపంబు లాడు
చున్నయవసర శత్రుంజయుఁ డిట్లనియె.
క. క్రూరుండవు గానినామము నా సారస సంభవుడు నీకు సార్థకముగ న
క్రూరుండని పేరొసగెను శ్రీరమణ పదాంబుజాతభ
మ. హరికిన్ సేమమె శౌరికిన్ దమె సాత్యక్యాది తద్యాదవుల్
పరిణామంబున నున్నవారె శుకుడర్క ప్రద్యుమ్ను దర్క
దరుడుం స్వాదమయులౌ జెలంగుదురె యాధాత్రీణికిం
సంఘములు సంతసంబాదు వనిత్యశ్రీల వర్తించనే.
క. ఆనఘా నీవనిశంబును వనబాంధ్రుని సేవసేయు వాత ప్రనయ్యం
బున నాక్రకచేతనుదలు చనె మువర్తా కృష్ణు డదయ నారంపుననసుబర్క
తే. ఆయుధిష్ఠిరు తో తన్నిట్లనియు గాంచి నేతనూలుండు దనపర్వ్వనగడక్ర
స్నకుసుమ కునుష్ఠి దమున్నదెలియుతండ్రు మిమ్మునెప్రొద్దు దలచునర్థి విదవిర్బు
వ. అనవుడు నయ్యభాత శత్రుంతు సంతసంబు నంబొంది మహాత్మా

భవదాగమనంబునకుం గారణంబెయ్యది యనిన సుత్రాముండిట్లనియె॥
ఉ॥ వీరలు ధార్తరాష్ట్రులు సాధించిన వైరము దక్కి యేరమున్
స్వైరము బొల్తెనేకమున నావ్వఖరించుట రాజవాహినీ
వారము తోడనిచ్చటికి వచ్చుటయుం దనుబాంధవుండుగా।
బారుల బోనాతిం దగఁగఁ సంతసమందె వృథా సుతాగ్రణీ॥
వ॥ ఇత్తె అంగన యీ వృత్తాంతంబు విన్నవాడై యావస్సుండు
నన్ను బనిపించె యిట్లనియె నతిచ్చె॥
క॥ నీవచటికరిగి యామిత్రాత్రై వచ్చి రా వారిజాదుల రసివి యుద్ధం।
గావందను బాధగనియె వారా।సమిబూచు [illegible] యుడుగు వమని సన్నుతిచ్చెన్॥
వ॥ ఏను నన్ను మానుభావుని యానతి శిరంబున నిడుకొని యరుగు
దెంచితి మీరలపారసేనా సమేతులరై యప్పటికంబునన్నట్టి
కేలకుం గూడగతంబెయ్యది యనిరా. నందులకు నయ్యుధి
ష్ఠిరుండును తక్కిన వారలును మిన్నకయున్న యంతనగాం
ధేయునకు గాంధారీయాగ్రజుండిట్లనియె॥
సీ॥ అనఘాత్మ యీచతుర్దశభువనద్విపాయంబు నశ్రుజకసమున నడుగోడ।
నాశిరాట రాజ్యంబునందు [illegible] వించిన నరుప్రమూరుల తమ చెదారగియున్న
లోనున్న తనకేల్లోయి లేక బద్ధనా కృష్ణుండును నాలకం [illegible] [illegible]
విని భయంబున దనవెన్నబూబ్బిన వెని గాండీవి వయంతో గావ [illegible]।
గాన శరణొందు వాని రక్షణము కారము। నే యుసేనల తోగూడి యుచటనుంటి।
నే పమునని ప్రతిజ్ఞ మాన్పించుటొండె। దేబమౌ పుంగ నిత్తని సాధించుటొండె॥

క॥ పనియిది యెవ్వానికనిప్పుడు। వినుమయ్యా యదుపతుఁ బ్రతిన విడిచియు।
తని దానము సంచుటి మించిదితేదా। తనబలిమియు మా బలంబు తానెఱుఁగఁడే॥

శా॥ ద్రోణాచార్యుఁడు భీష్ముఁడుం గృపుఁడు గర్ణుండర్జునుండుం బగ।
త్రిప్రణాత్రాస్త్రప్రవర్ధ దక్షుల్ గవలు సాత్యకియుం బుధుల్ ప్రాణయుక్
ద్రోణీనాథులు బోరనిల్వఁగ బిడాబుంతో యుద్ధంబుం దోఁకళా।
వేణుధ్వానము చేసి గొల్లెతలతో వేయాటులే కయ్యముల్॥

వ॥ కావున బహునీతిశాస్త్రజ్ఞుండవగు నీవు మా కృష్ణునకును బుద్ధిచెప్పి
యా చతుర్థనుం బంపెదనన్న ప్రతిన మాన్పించుమనవుడు నక్రూ
రుండతని కిట్లనియె॥

తే॥ రాజ్యగర్వంబు పెంపున రాజరాజ। విదుగా నరయండితిమిన్నకేవు।
సత్యసంకల్పుఁడైన యా చక్రపాణి। ప్రతిన మాన్పదనని బూన బ్రహ్మతరమె॥

చ॥ సురలఁ జయించి దేవపురి చోరులు బట్టి సమస్తలోకముల్
బారిబారి నేర్చునయ్యసురపుంగవకోటుల మాటమాత్రలో।
శరములపాలు జేసి దివిషద్వరుతల్లను తింపబోల్చునా।
హరికిని మిక్కు హస్తిమశకాంతర మారసి చూడ నెమ్మెయిన్॥

వ॥ మఱియును॥

సీ॥ కల్పాంతశిఖికల్ప కాళీయు బదములఁ జిదిమి మెట్టి మదమడంచె।
సత్వనిర్జితదిశాసామజశ్రేష్ఠంబు కువలయాపీడనంబున నవని గూల్చె।
విశ్వలోకాప్రతివీరు చాణూరుని బాహుయుద్ధంబున బట్టి చఱచె।
బంధురబలు జరాసంధు పదునెనిమిది మాఱులు రణభూమిఁ బారదోలె।

నరకుమురదైత్యనాథుల నరికితివె। పారిజాతంబు గొని యింద్రు భంగపరచి।
బలితనయుతోడ బురహరుఁ గలన నొర్చి। నద్దె మెవ్వాఁడు గలిగె బ్రహ్మాండమునను॥

క॥ పగయూవిభుతో నెగ్గొన। దగదని తెలుపంగ ననిశ దాల్చని తిరయె।
దగ దుగిరి బూని తన తల। వగులగ వాకుటయె కాదె పరికింపంగన్॥

క॥ కావున నీరందరు నీ। భూవల్లభుఁ డోడుఁ గాని ప్రభుత్వము తోమా।
శ్రీవనితాధిప బదరా। జీవంబులు శరణు జొరుతుఁ జేకొని మిమ్మున్॥

వ॥ అని నుతించు సుయోధనుండు గోపోద్దీపిత మానసుండై అక్రూరున కిట్లనియె॥

శా॥ ఏవేమీ హరి శూరుఁడంటి నిజమా నీ యాజరాసంధుఁడు।
ద్దామప్రక్రియ బుట్టుకొన్న బురముం దర్పంబునం డించెనే।
స్వామితీ మందాయపనుండు ప్రోలఁ గుహ బాప్పెంబు దగాన్నిగా
దామంజోతుల కంకణంబుల కునద్ధంబేల అక్రూరకా॥

వ॥ అని పుడున తండ్రా సుయోధను లక్ష్యంబు చేసి యుత్తరం బియ్యక
జిష్ణునుద్దేశించి మహానుభావా! యితండు మదాంధుండు గావున
నవ్వాక్రోశ రుప్రభావంబెరుంగక యాడు శతానందశతంబును
సంక్రందన సహస్రంబునునైన నానందకంధరుఁడు కృద్ధుండై చూ
చిన యుద్ధంబున నిలువ సమర్థంబుగాదు నీ వీరెరుంగని యర్థంబు
లే దాహరితోడ యాయాధనంబు మాని శరణాగతులరై మనుం
డని పుడున తండ్రుమారుత్తరం బియ్యకుండెదరు ంత నక్రూరుఁ
డక్షాంతేయుల నుపలక్షించి యిట్లనియె

ఉ॥ నానియతోటి కప్పురపునంగ తెరంగున ధార్తరాష్ట్ర సం

తానము గూడి మీరు బుధ స్తవనీయచరిత్రులయు స,
స్నానవిహీనులై దురభిమానము జెందిచరింపనేలకో,
మానసవీధి జూడుడిది మంచిదొ కృష్ణుని జెందు మంచిదో॥

క॥ హరి మీకు ప్రాణబంధుడు। గురుపుణ్యపుంజుడు దక్షకు డుత్తమిత్రో।
పరగన్నెల్లవేళల। నరయ రక్షించినందు కాయిది దలపన్॥

వ॥ ధార్తరాష్ట్రులు సహజశాత్రవులయ్యు మిత్రభేదంబు కొరకు మిష్టుం బొదివినారింతియె కాని నిక్కవంబగు నక్కరగాదు. కృష్ణుండు మీమీద దయదప్పనయప్పుడయ్యఖిలరాజ్యంబు నుంజే కొనందలంచినారుగా పునయాగ్రపకేటంబు చేపట్టి శాస్త్రోక్తి కపటంబు సేయుట గర్హంబు గాదని యర్జునునకు నిట్లనియె॥

క॥ విరసించిన చో తనయుని। బొరిగొను కృష్ణునకు నితరులు బొరిగొనుటరుదా।
మరిదివసంచను ప్రమాణము। హరిశరణము జొరుము భద్రమయ్యెను బార్థా॥

వ॥ అనిన నయ్యుత్తరునకు నతండిట్లనియె. మహాత్మా గృహీతపరిత్యాగంబు సేయరామిదెరుంగవే. సర్వభూతాంతర్యామియగు నప్పరమేశ్వరుండేమి సేయుగా తలచెనో. తదనంతరంబా యుధిష్ఠిరాదుల తని నిట్లనిరి. మా విన్నపంబు గా రమావల్లభునకు నెరింగింపుమని తవచనంబులు గొన్ని పల్కి యామతని సముఖంబునకు నేకబుద్ధి మంతు నంపి సర్వంబును విన్నపంబుసేయించిన యటమీద గావలసిన యర్థంబయ్యెడునని వినయపూర్వకంబుగా ననిపిన నయ్యుత్తరుండు రథారోహణంబుచేసి రయంబున ద్వారకా

నగరంబునకుం జని॥

క॥ తన రాక యొక్క వేత్రకారునితోఁ జెప్పింప విని యగ్గురుఁ డేర నియమిం
చినఁ జని సోదరులు నసుర సంక్రందనులు గొలువ నున్న యమధనుఁ గని మ్రొక్కెన్॥

వ॥ ఇట్లు పుష్పరాంతకునకు నమస్కరించి యతని యనుమతి నెక్కసువర్ణ
పీఠంబునం గూర్చున్న యవసరంబున నవ్విభుండు తచ్చరిత వృత్తాంతం
బేమని యడిగిన నతండిట్లను దేవా భవదనుజ్ఞాతుండనై కరినగ
రంబునకరిగి యచ్యుతునాంబికేయు పేరోలగంబునకుం జని యా
తని యాదరణంబున నొక్కపీఠికాసీనుండనై యుచితాలాపం
బులాడుచున్న యంత నయ్యజాతశత్రుం డిప్పటి రాగమంబడి
గిన యానందులకుత్తరంబిచ్చి వారి పరిణాగతుం

గోత్రం గాంచి యున్న
వారము కృష్ణుం డే చతుర్ధన జననాయకుం బంపె దనన్న ప్రతినమూ
నంట వేయుతేదా యటమీద త్రా

నందగిన యుత్తరంబిచ్చి యతని లక్ష్యంబు సే
యక భీష్మాదులతో తత్ప్రకారంబుల వెన్ను చూపి కొన్ని మాట
లాడి య
నవసరంబున ధర్మజ భీమార్జునులు దమ మాటలుగా భవత్సన్నిధా
నంబున విన్నపంబు సేయుమని నాతో నన్నత

చ॥ కమల దళాక్షు మీ జనకు గాదిలి సోదరి మాకుం దొల్లి భా,

వమున దలంచి తానెరు వారము వెండియు దేవరందుకూ।

రిపు ।

లలోన నాయ్యప్ర మరందికి నీచన వియ్యపెల్లదే॥

చ॥ వలపరి మూపు గోదివిజ వల్లభునందెగట్టాచివైరులన్।

[illegible] యిప్పుడొక వేందినిరేనికైన విరోధిపై।

నలచిన నవ్వరే సురగణంబులు మానవనాథకోటులున్॥

వ॥ అనుదుంభీ మయుం

చ॥

బరిగెడు నా యటుంచుదెగ నాతకయుం తుటగాని యర్జునుం।

తరిమురి గాచినట్టి మనుజాధిపుపై కొనిబ్రహ్మ [illegible]

[illegible]

క॥ నాపున యూకుండిన పతి। గాపున యంబాసగనట్టు గాదా నన్నున్।

దేవేంద్రనందనుని వసు। దేవతనయు [illegible]

[illegible] యర్జునుండిట్లనియెన్॥

చ॥ వినుమని మాత్మనన్న నరవిందదళేక్షణుడింత వానిగా।

బెనిచెనొకైన నీనృపతభీతి [illegible]

[illegible] ధారుణిలోగలు పాండవేయులుగా।

కనవినుపింప్పమి కొలుపునందు బలాదులై తుంగనట్లుగన్॥

వ॥ అనిపలికెన [illegible] వల్లను [illegible]

నని నన్నంపిన

యోనసుజునుదెంచితి నని విన్నవించిన నయ్యరవిందనయనుండు గించిదరు
ణిచలోచనుండై కొలువుపుగల
గూఢినేకిని సినగండినే శివరునిగ్రిడియెంగా
వగబూని నట్టి యోం వంగగలవారవన్న వసుసు యుధురాలము
సేయబూనె జేవని గంతగవూరసాంబకృతపర్వలు
వ॥ వమత్తియు దక్షిన వాకెల్లను వీరాలాపంబు డుచుండిరంత
నిక్కడ ధృతరాష్ట్రుండు విదురసంజయులతో గూడ గర్వంబు దప్పి
నని కటకటంబడి కొండొక చింతించి కుంతీ యాగ్రజు నుద్దేశించి
యిట్లనియె॥

శా॥ అక్రూరుం దరుదెంచి యీ లువులోన త్యంత వాక్ప్రౌఢి నా
చక్రిం సంగరకేళి గల్పగ సరోజాతో ద్భవుల్ నూర్వుర్
శక్రుల్ రునైననోపరనె నాచందంబు నిక్కంబు యు
ద్ధక్రీడక్ వనుసపేలనికు నయం శాస్త్రప్రక్రియం జెప్పితిన్॥

చ॥ వినయవివేకభూషణుడు ప్రవీణుగుణిసుచారెంగితజ్ఞుడు స
త్యనికతుబుద్ధిమంతుసుచితప్రదుం గార్యధురంధరుం గృపా
త్మ నతిగుణీకరుం బతిహితుజ్ఞనవాధుతుం రాయబారుల్
సిననతడౌట్లు త్రైనఫలసిద్ధి గజేయుసమస్తకృత్యవముల్॥

వ॥ కావున నిట్టి గుణంబులుగలవాని నయాదవవల్లభుండాలికిం
బెట్టి పంపుదమనుడు వల్లెయని కౌంతేయాగ్రజుండు తనలోవిచా

అంత శంతనతనయుం డిట్లనియె

క॥ దేవా జేయు డుబలమున । దేవాచార్యుండు నీతి ధీరత్వమునం ।
దేవాచలంబు మునసగు । దేవుండని బుద్ధి దెలిసి తీ ధర్మసుతా ॥

క॥ ఆనియొరిగించిన యమునం । దను తప్పు దపిలిచి నకులు తమ్ముని నాశాం ।
తనవుని ముందర నిడినా తత తని తో తనిట్టుల నిటెను దారప్రాథికృ॥

తే॥ వత్స నీనేర్పు మెరనవ్వాసుదేవు । నకు నతనారిగింపు మనిన వచనములు గాన్ని ।
జెప్పనవియును గు రయుధిష్ఠిర వృకోద । రార్జునాదుల మాటల నాత్మనిలిపి ॥

వ॥ అందరిచేత ననుజ్ఞాతుండై యరుగ ధర్మజుండు దిరుగంబిలిపించి.
యిట్లనియె ॥

క॥ సహదేవ నీవచనములు । సహాలయు థ కృష్ణసాత్వికులు ప్రద్యుమ్న ।
దిహాని కవారు లనతికుపి । తహృదయులై బల్కినబోదరకు తార్క్ష్య ॥

వ॥ అని బుద్ధిచెప్పి యనిపిన రథారూఢుండై మితపరిజనంబులు
గొలువ ద్వారావతీపురంబునకుం బోయి రాజమార్గంబున తత్త
ద్విశేషంబు లీక్షించుచు చని చని బనికెలలగ సాల దరసి రథంబు
డిగ్గి ద్వారపాలకులచేత దనరాక విన్నపంబు చేయించి తదనుజ్ఞా
పూర్వకంబుగా నాస్థానమంటపంబునకుం జని॥

సీ॥ కనియె పద్మదళాక్షు గౌస్తుభమణి   స్వామి ములదేహు నాజానుబాహు ।
కాంచనకౌశేయు కాంతాపిధేయు గంధర్వకోటి విలాసు నవ్యహాసు ।
బ్రహ్మాండధారియు బ్రహ్మసంధేయు దనుజారిశరణు దేవనుతశరణు ।
జలజాప్తనుతతేజు సకలయాదవరాజు భక్తమందారు శోభనవిహారు ।

సకలదైవతమౌళి సురత్నకిరణ। ప్రచయ విభూషిత పదనీరజాతు
గజరాజహితు। శ్రీవధూటి మనస్సంచరిష్ణు గృష్ణు॥

వ॥ కని కృతప్రణాముండై నిలిచిన యతని నుచితప్రకారంబున సంభావించి
భద్రాసనాసీనుం గావించి

మ॥ మదనేయుత్తమ ధర్మరాజునకు సంపన్మోదంబై మించు సమ్యద శీల నిర్వహ
రించున్ సత్కుశలంబె మంత్రిగణమ్మె తోల్పునా। త్రిదశాధీ
త్మజుడే సౌఖ్యసం। పదనాంబాలి మెలంగునే పరిజనుల్ భవ్యాత్ములై యొప్పుదుర॥

చ॥ అనవుడు మాద్రిపట్టి వినయంబున
-క్షేమ సమాహు తల్లి విధంబున బ్రావగా ముదం।
బొనగదు గాక మాకును విపన్నత గల్గునె కుంతిదేవియు।
వ్వనుత చరిత్ర ద్రౌపతియు నిండి

వ॥ నా మధు వృష్ణిండు సంతసిల్లి సహదేవుని జూచి పాదగ్రం
కంబున్నయది తెపకర సహ సంభాషణంబ రెవ్వడు మధురాంతి
వీర విశ్ర
దంబున విఘ్రయ నియమించి వీడు నాలిపియు ప్పుడు కాలు వృసా
తించి తాను నభ్యంతరమందిరంబున కరిగెనంత॥

క॥ కలిమిని వృష్ణి గరములని ములు ...
ది దోషములకు రవి ప్రాయశ్చిత్తమును నర్చు కునేనన పరధరము చరిబడియా

తే॥ ఎన్నడును బగయవే డిమి వెడలనట్టి। భానుగని బ్రహ్మ గోపించి వా
జెగురు నదొరణాయినట్టి నన సాంధ్య రాగమయినట్టి॥

క॥ సగబాలుసాంధ్యరాగము। నిగిడినకెంజాయదనరినేరిచికటి
। గగనముగుల్లిందగించుజైవడిఁజొచ్చెన్॥

తే॥ చలివెలుంగులరెండుఁబామని ప్రడు। వెండ్లియగాడుసంబు నక్షత్రతతులు।
లనగ। గగనతలమునసుండి చుక్కలువెలిఁగె॥

సీ॥ సంధ్యాంగనామణి జ్ఞవినేంపై నాభారప్రభాకరం బంబనంగ।
గగనభాగశరావకంబాత ... లమనంగ।
బరధనాపహరణతత్పరపశ్చ... పహారగణాగి ... శ్వకరణియనగ।
నిఖిలనిర్మలపదార్థభ్రాదన ప్రక్రియావిజ్ఞానపరిపంథ్యవిద్యయనగ।
శ్యామలత్వైమిగులమేదురం బగుచుం గన్ను। బ్రామివెలియునలానునేర్పడగనీ
నీరజాతోద్భవాండంబు నిండనంధ। కారపటలంబులు యువడిగలయఁబర్వె॥

చ॥ ... గనలిరుంతటి లోకననే నిజం।
బునుదగవృద్ధిఁ బెంచిన వపృష్ఠిణి యయ్యె మధువ్రతంబునై।
కాని సుఖనిద్ర జెండెనడె కోపసపద్మిని యింబు నింతన।
ప్పినగతిగాగ ... నత్వరిక॥

క॥ జక్కవలణాంగనంబుధు। లొక్కమొగిఁ బొంగవిరహులొగిఁగ్రుంగసురల్
గ్లుక్కిళ్ళుమ్రింగనలినము। నక్కిళ్ళువడంగ దూఱ్పునశశి వొడమెన్॥

చ॥ ... మునదిక్పత్రకలతుంగారవ వెయుప్పు సురేంద్రవీటవ
ధ్రమలుసుధారసంబు ఘనసంభవ వహాక్తికకోటలిచ్చెనా।
యమ్యమువనరంగనవ్వ... వే।
గమున జరింపజేయుతెలిగప్పరినాగశశాంకుడొప్పెదాన్॥

చ॥ అలగురుపత్ని బొందెనదురాత్ముడు చంద్రుడు దగ్గరంబులన్
బలువడిబట్టి నోర్యం॥ నుచం
[illegible] పులుమూసుకొన్నగతి దావంరకేకయిమాత్రై బట్టిరి।
నవిలదనిచెప్పబోవ త్రియ వారదికిన్నయు వయిట్టైనెంతయున్
చ॥ చెలియలికట్టైకొనక జల [illegible] గాగప [illegible] పయురాప్పయెూదియ।
ట్టలవముగబొంగి వేచాయు వతంబదలాకవయిల్లువయుంచున్నా।
చిలువలరేని భూషణమయిచేసినవేలుపు గొందభూమిపై।
గలయుజరించెన [illegible] తువెన్నలన్
చ॥ గిరులుసితాద్రులై తనరెగెసరులయ్యెవృగంబులెల్లసుం।
దరులును భారతీమహి[illegible] ద్యాత్రివ[illegible] వృతల్లబూడశం।
కరులును బోత్రిరాపగ [illegible]
ట్చురుచులమీరె జంద్రకరజాలమయిసాకిన చిత్రమై ఖరిన్
వ॥ అంతకమున్నెయు వ్యురాంతకుండునాయంకాలసంధ్యాక్రియ
లునిర్వర్తి
తంతునంరదాను
సత్వభామామందిరంబున మరకతప్రాంతంబుల పత్రసాప్తత
రుచిరాస్తంబుల భుజియించి హస్తప్రక్షాళనంబా
యెతనివిడిదికింబోనియుమించి తానును పారావత
ముక్తాహారంబు ధరించి పన్నీరపత్తిగలంతి కాప్రభాగారవంబు
నుచతురసిత [illegible] విరాజితంబును
మనోజ్ఞపద్మరాగమణి దర్పమండితంబును నీలకిలితగాంచనపాదు

కాయుగళకలిత పర్యంకాధఃప్రదేశంబును స్రుతి
ళిత విపంచికాంచితంబును నళినపున్నాగ
నాగవల్లి మౌక్తిక చూర్ణ కర్పూర పూర్ణ రత్నస్థాపిత హాటక పేటి
కాలంబితంబును మంజుల ప్రవాళ కృత చిత హంసతూ
లికా తల్ప డోలా విలాసంబును [~~నళిన పున్నాగ నాగవల్లి మౌక్తిక చూర్ణక
ర్పూర పూర్ణ రత్నస్థాపిత హాటక పేటికాలంబితంబును మంజుల ప్ర
వాళ~~] మంజుల మణిదీప సహస్ర తేజోమయంబును, ద్రాక్షా శర్కరా
కదళీ ఖర్జూర గోక్షీరాది నవ్య ద్రవ్య యుక్తంబును, సంకుమద
కుంకుమ కస్తూరి ఘనసార సమ్మిళిత హృద్య గంధసార సంపూ
రిత మౌక్తిక శుక్తి వాసనా వాసితంబును, బహువిధ విచిత్ర వితాన
సముల్లసిత పరిభాగంబును నిజసౌందర్య విజిత విబుధాంగనా
సహస్ర దాసీ సహస్ర పరిపాలితంబును నగు నొక్క మహా తేసిధ
సౌధంబున సత్యభామా సమేతుండై సరస కేళీలోల మనస్కుండై
యలసి మలసిన నిదురగదుర సుఖనిద్రా వశుండై నప్పుడు.

తే. చక్రవాకంబుగవలును జారిణులును। దక్క దక్కిన జంతుసంతానమెల్ల।
వివిధసంతోషకేళుల విడ్డివీగి। ముదుల బొందమినయులసలనిదురజెందె.

మ. అంతట

తే. జక్కవలు మించు వెరకల బాయుగూర్చి। మిగుల గమలానురాగంబు మిన్న [మొత్తి।]
ననగ దూర్పున నంతంత గగ్గలించి। యరుణకాంతులు దిక్కుల నత్తమిల్లె.

తే. చుక్కలు సన్నారవంబులు సొంపు దక్కి। ముబ్బుముణుగుడు నందందరిప్పుబడియె।

చక్రవాకంబులును సరోజాతములును గనొగి వికసించె నయ్యుషఃకాలమునను

చ॥ కలువలరేని తోటి చెలికాఁడు జగంబులలోన గల్గు పు।
ణ్యుఁడు సురలోకసౌఖ్యముల కోవెలయుంబను పెద్దత్రోవ మిం।
చులతలకమ్ము లోకముల చుట్టము చీకటి గొంగ వెండిలా।
గుల పెనుదిట్ట తూర్పుదెస కాంతపయిం బొడతెంచె నత్తరిన్॥

సీ॥ తన మనోహరదీప్తితతి దిశాకామినీసింధూరరేఖల జెన్నుగొలుప।
దన చింతచెలువంబు దళదబ్జరాగసంపదల నంతంతకు బసలు గొలుప।
దన పెత్తంగుల విలసిల్లువ   కును సురుచిరంబుగ బల్లవస్ఫూర్తి గొలుప।
తెంపుబాయుల గిరికాను వుంపువెంర శి।బాలభానుండు మింటిపై బరిఢవిల్లె।

వ॥ ఇవ్విధంబున సూర్యోదయంబగుటయు నంతకమున్న వైణిక, వాం
శిక, వైతాళిక మధురగానంబులచేత నవ్వనజనాభుండు మేల్కని
కాల్యకరణీయంబులు దీర్చి   రవస్త్రగంధమాల్యాభ
రణ భూషితుండై యుద్ధవాక్రూరబలభద్రసాత్యకిప్రద్యుమ్నా
నిరుద్ధాదులం బిలిపించి వారలుం దానునుం గొలువుకూటం
బున కరుగుదెంచి తత్తదుచితాసనాసీనులై యుండి రంత॥

తే॥ వనజనాభుని యానతి గొని రయమున। వేత్రహస్తుండు పాండవవీర
బిలువ నాతండు భూషణంబులు ధరించి। యింపుతోడుత నత।

వ॥ ఇట్లు వచ్చిన సహదేవునిం గూర్చుండ నియోగించి మృదుమధుర
సరససల్లాపంబుల ప్రొద్దుబుచ్చుచు నంత నీరాకకుం గారణంబే
మని యడిగిన నతం డయ్యదునాయకున కిట్లనియె॥

సీ॥ ధరణిఁ గుండినపురి దవుడు చతుర్దనసెం కరాబు మాయాహయంబునెక్కి।
యాకసవీధి నేతెంచునప్పుడు యమునలో మరుదేవాళి గూర్చి।
తర్పణం బొనరింప తద్ధతి మఖషేన ఖండంబు దైవసంఘటనకతన।
నీహస్తయుగళిం న మహాద్భుతముగా బడుటకుఁ జిత్తమునఁ గోపంబు బొడము।
యంబుజోద్భవ రుద్రాదులఁ దద్దు బడిన యాహయము మీఁద నున్న నరేంద్రు శిరము।
చక్రమున నొండెనిట్టుశాస్త్రములనైన ద్రుంతు మాసంబులోన నితెంధరితనపుఁ॥
వ॥ అందులకు నతండు భయంబుజెంది ధనంజయుపై దబోవం దెలసి
చాప్పున వచ్చి భవన్నామధేయంబు గ్రహింపక వెఱంగి శరణంబుం
దినతనింగావఁ బ్రతిజ్ఞఁజేసి తపంబెరరిగిన మీరని చప్పున నయ్యి
ర్జునుండు మీతోడ శత్రుభావంబు భంజింపం బడెనని యుధిష్ఠిరున
కై జెలిగించిన నతండు నందామ గరిన గరంబున కరుగుదెంచి భీ
ష్మాదికురువృద్ధులతో విచారించి సన్నభవ... ధానంబునకుం
బుత్తెంచునప్పుడు దమమాటలుగా నకు విన్నపంబుసేయుమని
నాతో నిట్లనియె॥
ఉ॥ నీకరుణావిశేషమున నీరజలోచన సవ్యసాచి నీ।
లోకులు చూచి నీవసరిలోగుచు నుండుదురిట్టి చోటనీ।
వే కిడు నన్నరుం బరిభవించిన పెంచిన చిల్క పట్టి చీ
కాకు పతంగ సేయుటయు కామది లోదలపోసి చూచినన్॥
చ॥ మనమున కోపగించకుము మాధవ చిత్తమునందలంప నీ
మనుజవిభుండు క్రొవ్వి యవమానము చేసిన వాఁడు గాదు మా।

ల్లినమొనరించు మునందారగానవస్వేన మింతజా॥
రినమెగనేల సర్వము నెఱింగిన దేవుత విమెరుంగశే॥
వ॥ అని చెప్పుమని యొనని నతండు మఱియు నిట్లనియె॥
క॥ వనజాక్ష రాజధర్మంబు నశరణాగతుని గావ బూనె న్యాయము
ర్షున నుండు దులకు గురు గంగా తనయ కృపద్రోణి ముఖ్యాన్వయులత్తోర్తు
తే॥ ధర్మతనయుండు పెక్కు విధములకు నెకు ప్రియము చెప్పంగ నెయ్యుల్లిప్పేర్వ నేల
యింత మాత్రంబులకు నెనరేల చెరుచు, కొనవు నలకు నావాలు వినుము కృష్ణా॥
చ॥ అనవుడు కయింతనవ్వి బలజాత్రుడు గన్గొని యలిందు గెంపుచా॥
యని గుతరామసాధ్యకి గదాసమబాణుల బూచి పాండునం
దనుల నయుంబు వింటిరె కదా తమవాటని బంబు సేయనే॥
పెనగ దనింద్రుడు న్విధుడు చెప్పిన నా వచనంబు దప్పు॥
వ॥ అనవుడు॥
సీ॥ నీలాంబరుడు నవ్వి నేలి బట్టి గదుండు గృతవర్మ కన్నుల మిటలు సాంబు
తల్లన తలయూపెన సమబాణుండు భుజంబప్పళించె చతురాడెనుగ్ర
సేనుండు చైచైచె చెకితానను పయినని రుద్ధ ద్రురారుడది మెరుషభూ
చారుదేష్ణుండు రోషమున బంతుల్ల కొరికె సారణుడట్టహాసంబు చేసె
బెదవి విరచె నుసాత్యకి మదము మెరసి, చూచె నుద్ధవుడఖిల భోజులును యాద
వులును పార్శ్వయున్నదిన లుకబాధమి గుచి గుచి యుబోయి చిరముల్లాలగి రెలమి॥
క॥ ఈ రతి జేయు సభికులు దేరగగని పాండుసుతుడు తెలిగన్నుల సం
ధ్యారాగమొదవ నుడగని వీరత్వము మెరయ ననిదానవినచిత్రముగ॥

తే॥ నెనరు మనసులోన నిలిపి ట్టితెరగున। సామభాషణముల ప్రేమతోడ।
లోకులెల్ల మెచ్చ నటుచెప్పితిగాక। బలిమి మమ్ము గెలువగలరె మీరు॥
క॥ సకలాస్త్ర కోవిదుని యు। ద్ధకళానిపుణుని విరోధిదర్పవనపా
వకుని సహాయు శౌర్యా। ధికు నర్జును గెలువగలదె త్రినయునకైన॥
వ॥ అనవుడు నాసహదేవునకు వాసుదేవుం డిట్లనియె॥
చ॥ నిజమని జంబు పాండుధరణీవరసూనులు మీరు మత్తది।
గ్గజముల వంటివారలు జగన్నుతశౌర్యనిధుల్ నతారిభూ।
భుజులు శౌర్యదురంధులు నస్వర్ణపుంగవనంతనం దాహవాగ్రుడా।
టజగమెరుంగు నక్కట కటా పలువారు నంచనేటికిన్॥
చ॥ ఘనబలులైన ఆ నరుడొకండును దేతనయుండు కుంభజుండుదు
డును ధృతరాష్ట్ర భూవరతనూజులు భానుసుతుండు వాయునం।
దన   జుండు వసుధావరులుం దవమాపుమీరియే।
కనిసిన యూన్వపాలు రణకేళి(శ)వుంబున గావకుందురే॥
వ॥ అనుడు భద్రుత్రుండు క్రోధారుణిత లోచనుండై సహదేవుం గటాక్షించి
కృష్ణునకిట్లనియె॥
చ॥ అనఘ భవద్భుజాబలమహత్వమెరుంగని వారికీతనిన్।
ట్లనియుద వర్జునుండనం ద్రోణాకృతినే ఘనరోష వహ్నికిన్।
గనుగొన ధార్తరాష్ట్రలనగా సరిదుద్భవకుంభజాతభీ।
మనకులమిత్రసూనులన మానాక లద్భుతమైయున్న భంగులన్॥
ఘటరదివృభాణముల కందువశౌర్యము చేవయ్యనయు।

ర్జునుఁడు భవద్విరోధినృపవరుం గరుణించెనునే ప్రతిజ్ఞ మా।
ననలిననేత్రయుంబు దననోరికి వచ్చినరతినాథగా।
మునమునుగలంగనే పడుచుమాటలు మాకురుచింపవే మియుష్క
నాఁహో ఖిలంగళదె మల్లునోజుగముల్ వీరేడునృడిందృంతునో।
వ్యాళాధీశసమానమత్ప్రథులబాహాలాంగలాగ్రంబుచే।
గలింసప్తసముద్రనీరములు నాకెంచేతికిం దెత్తునో।
యీలోకంబునఁగల్గు రాజులనఁగానే తెక్కతక్కించినన్॥

వ॥ శీరపాణికి చక్రపాణి యిట్లనియె॥

(హరుఁడు।

తే॥ నా సహాయంబులేకున్న నరుఁడు నరుఁడు। నా సహాయంబు గల్గిననరుఁ+
యిత్తె అంగెల్లభీష్మదుంతారియుంగి। యీలచేసిరి యిప్పుని జోలల్కంబు॥

వ॥ అనుటయు సహదేవుం డదరిపడి యిట్లనియె॥

సీ॥ ద్రోణునిపంపునఁ ద్రుపదుఁ దెచ్చినయప్పు తజ్జాడునీ సహాయంబు గానెనొ।
దారుణమత్స్యయంత్రుంబేయునప్పు తజ్జాడునీ సహాయంబుగానెనొ।
పాంచాలికై మహీపతుల గెల్చినయప్పు తజ్జాడునీ సహాయంబుగానెనొ।
ఖాండవవనమంత గాల్చిపుచ్చినయప్పు తజ్జాడునీ సహాయంబుగానెనొ।
యీలయీమాటలాడంగ యింద్రసూతి। యొకసహాయంబు గోరునే యుగ్రమైన
గాండివంబును గవదొనల్ పాండురాశ్వ। విమలరథమును దేవదత్తంబుదక్క॥

వ॥ కావున జగదేకవీరుండు సహాయసూరుండునునగు గాండివితోడ
భండనంబు సేయ నాఖండనాదులోపరని తక్కినవారలం జెప్పనేల
యదియునుంగాక యతనిసూరెలనున్న మహాక్షీరవరులానెన్నదనవ

ధరింభృద్బం.

మ॥ చతురంభోధి పరీత భూవలయ రక్షాదక్షబాహాబలున్,
ద్ధతరాజన్య సమూహ శుష్క గహనోద్యద్దావవహ్నిచ్ఛటా,
ఱంత శాతోగ్ర కుఠార భార్గవ మదాహిస్తంభమోదగ్రవం,
త్రితయోర్వీరధ భీష్ము భీష్ముననివారింపంగ నేశక్యమే॥

శా॥ దివ్యాస్త్రజ్ఞు ఘోరసంగరకళాధిష్ఠాత దక్షుం దృఢంగా,
రవ్యాహార్యతమోరుధీరు దరి వీరశ్రేణి భృద్వజ్రిభూ,
రి వ్యాళాధిప కోపసుందరతి శ్రేష్ఠుం ద్రోణుండు శ,
స్త్రవ్యాపారము సూపనిల్వగలవారెవ్వారలీ యుర్వీరలుల్॥

చ॥ కృపుఁడను పేరు గానిరణకేళి మెయిం దలపోసి చూడని,
ష్ఠుపుడుఁడతుల ప్రతాపుఁడు వశకృత దివ్యశరుండజేయుఁడు,
గ్రపుతరి వాని మార్మొలఁబడిరావిధియున్న నజేయ జాలఁడే,
ట్టి పురుషవర్యు గెల్వఁగలఁడే యిక క్రొత్తన మూరా వీరిలోన్॥

మ॥ నిటలాక్షాగ్ని శరంబులత్తై మెరయు నిర్జిద్రప్రభావంబుమి,
క్కుటమై గ్రాలఁగ గొండనాదగు మహాకోదండ మెక్కించి తా,
జటులశ్రీఁ దరియు నర్జునుఁ ద్రుతగతిన స్వధ్యాన సూపట్టని,
చ్చుటి వారెల్లను గెల్వకుండుదురె వా చాప్రాధి మైనం దగన్॥

మ॥ ప్రళయార్క ప్రతిబింబమై మెయి గను దోఃపంబు ఫుల్లన్ వహ్నులన్,
లలుగ్రాష్టాంగ కృతాంతదండము నగేలన్ దండమౌ పుంగవుల్
